

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి



సోమవారం 29 డిసెంబర్ 2025 8 పేజీలు

# ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలి

## - రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర్ బైపాస్ వద్ద ఉన్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సుద్దులం గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన వార్డ్ మెంబర్లను రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డిచ్‌పల్లి మండలం సుద్దులం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సురేందర్ రెడ్డి ఎమ్మెల్యే భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం గెలుపొందిన వార్డ్ మెంబర్లకు ఎమ్మెల్యే స్వయంగా శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్: భూపతి రెడ్డి మాట్లాడుతూ గెలుపొందిన వార్డ్ మెంబర్లు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలని, రానున్న ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని పిలుపునిచ్చారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని, మరో ఐదేళ్లు అధికారంలో ఉండేలా ప్రతి కార్యకర్త కష్టపడాలని అన్నారు. ఓడిపోయిన (మిగతా 2లో)

### బంగారి నగల కోసమే

# వృద్ధురాలు హత్య

## - నిందితుడు అరెస్ట్,రిమాండ్

## - 24 గంటల్లో కేసును చేదించిన పోలీసులు

## - డీఎస్పీ శ్రీనివాసరావు

**సూర్య,లింగంపేట్**

బంగారు నగల కోసమే వృద్ధురాలు నరేందుల సులోచనను నిందితుడు ముద్దెరబోయిన కుమార్ హత్య చేసినట్లు ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు.ఆయన ఆదివారం లింగంపేట్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో నరేందుల సులోచనను హత్య చేసిన నిందితుడిని 24 గంటల్లో పోలీసులు పట్టుకున్నారని పేర్కొన్నారు.గ్రామానికి చెందిన ముద్దెరబోయిన కుమార్ అలియాస్ సునిత్ హత్య నేరానికి పాల్పాడన్నారు.నరేందుల రాజులు, అతని భార్య సంధ్యారాణి తీర్థయాత్రలకు వెళ్లిన విషయాన్ని గ్రహించిన దుండగుడు ఇంట్లో వృద్ధ మహిళ సులోచన తప్ప ఎవరు లేరని శనివారం మధ్య రాత్రి నరేందుల రాజులు ఇంటి పక్క తలుపులను (మిగతా 2లో)





### రానున్న మున్సిపల్, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో

# భారీ విజయం లక్ష్యం

- జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్
- కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకల్లో బీజేపీపై ఘాటు విమర్శలు
- ప్రతి ఇంటికి కాంగ్రెస్ పథకాలు తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపు



**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఎల్లారెడ్డి క్యాంప్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్, రజిత వెంకట్రామిరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పాతకుల వినోద్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ శ్రేణులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వంపై ఘాటు విమర్శలు గుప్పించారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన పార్టీ కాంగ్రెస్ అని, తెలంగాణకు రాష్ట్రం ఇచ్చిన పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీయేనని గుర్తు చేశారు. ప్రజా పాలనతో ముందుకు సాగుతున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించేందుకు బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను (మిగతా 2లో)

### నూతన సంవత్సరం

# ఆనందంగా జరుపుకోవాలి

- నిర్లక్ష్యం వల్ల విషాదంగా మారకూడదు
- మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు
- జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
- సీసీ కెమెరాల నిఘాలో న్యూ ఇయర్ వేడుకలు
- చట్ట వ్యతిరేక చర్యలపై కఠిన చర్యలు
- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా ప్రజలకు తెలియజేయయినది ఏమనగా, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీసులు పక్కా కార్యాచరణతో ముందస్తు చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.మద్యం మత్తులో వాహనాలు నడపడం, అధిక వేగంతో ప్రయాణించడం, నిర్లక్ష్యంగా ప్రవర్తించడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పిల్లలు, పెద్దలు అందరూ కుటుంబ సభ్యులతో కలిసి తమ ఇండ్లలోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.'నూతన సంవత్సరం ఆనందంగా ప్రారంభం కావాలి గానీ, నిర్లక్ష్యం వల్ల విషాదంగా మారకూడదు" అని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా డిసెంబర్ 31 రాత్రి 8 గంటల నుంచి జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండి పట్టణ , గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి, మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై ఫోటోగ్రఫీ, వీడియో గ్రఫీ ఆధారంగా (మిగతా 2లో)

# గురువులపై గురుతర బాధ్యత ఉంది

## - అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

స్టేట్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహించిన జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమని, దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని, ఆ భవిష్యత్తు నిర్మాణానికి గురువులే పునాది అని పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులపై గొప్ప బాధ్యత ఉందని తెలిపారు. విద్యార్థుల ప్రవర్తన, నైతిక విలువలు, క్రమశిక్షణలను కూడా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని, పిల్లలను మంచి పౌరులుగా తయారు చేయడమే ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చీమల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి ఏ.ఎస్. ధర్మేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బెల్లాల్ శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు మహేశ్వర్, యాదగిరి, సాయి తేజ, కృష్ణ విజయ సారథి, రత్నాకర్, సురేష్ కుమార్, గోలి ప్రకాష్, శ్రీనివాస్ కిషన్, గణేష్ భూపతి రాజు, అబ్బాయా, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న మున్సిపల్, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో భారీ విజయం లక్ష్యం

సూర్య ఎల్లారెడ్డి

**(మొదటి పేజి తరువాయి)**

తీవ్రంగా ఖండించారు.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు రద్దు కుట్రలకు వ్యతిరేకంగా నేటి నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ప్రకటించారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పాతకుల వినోద్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి, ప్రతి గడపకు తీసుకెళ్లేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్



కృషితో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అదే ఉత్సాహంతో రానున్న మున్సిపల్, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీ స్థానాలను, అత్యంత మెజారిటీతో గెలిపించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ సహకారం, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు కృషి కారణమని పేర్కొన్నారు.. ప్రతి విషయంలో పార్టీ శ్రేణుల సలహాలు, సూచనలు తీసుకొని ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకటరామ్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మహిళా మండల అధ్యక్షురాలు వాసవి గౌడ్, పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, మాజీ సొసైటీ చైర్మన్ బోండ్ల సాయిలు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంతోష్ నాయక్, పోలీస్ నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాగం గోపికృష్ణ, కురుమ సాయిబాబా కాంగ్రెస్ కార్యకర్తలు , అనుబంధ సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహభరిత నినాదాలతో వేడుకలను విజయవంతం చేశారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సూర్య బాల్కొండ



బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గ్రామ శాఖ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించరు అనంతరం జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పేరును మార్చి గాంధీ పేరును రూపుమాపాలని చూస్తున్న కుట్రకు వ్యతిరేకంగా బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు హాజరై మహాత్మా గాంధీ విగ్రహాల ముందు నిరసన కార్యక్రమం నిర్వహించరు,ఈ కార్యక్రమంలో చిట్టాపూర్ సర్పంచి సట్ల ప్రవీణ్,వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్ ఖాన్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు పిపెర వివేక్,పార్టీ నాయకులు మహమ్మద్ యునుస్,పుప్పాల విద్యాసాగర్,షేక్ వాహబ్, వార్డు సభ్యులు పుల్లాయి నవీన్ కుమార్,కనికరపు గంగాధర్,మాటిగం గంగమల్లు,తమ్మె కపిల్,సయ్యద్ మాజారోద్దీన్,మొహమ్మద్ అన్వర్,షేరు,ఆర్మూర్ గంగాధర్, రాజ్ కుమార్,ఆర్మూర్ గంగాధర్, సంతోష్ గౌడ్,గోపు ఉషన్న,జక్క పద్మారావు,మారా పురుషోత్తమ్,అబ్దుల్ ఖాజిమ్, అలీంఉద్దీన్, దోన్పాల్ సాయన్న, సయ్యద్ రియజ్ అలీ, మేక నగేష్,ముద్దుల గంగారాం,సల్లగరిగే వినీష్,మాటిగం,షేక్ ఆరిఫ్,చిలువేరి లక్ష్మీ నారాయణ, జక్క రాజ లింగం,నలూరి హరికిష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

సూర్య మాక్లూర్

మాక్లూర్ మండల కేంద్రంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్స వాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరిం చారు.దేశం కోసం కాంగ్రెస్ చేసిన త్యాగాలను, సాధించిన అభివృద్ధిని స్మరించుకుం టూ,పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.తెలంగాణ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో మాక్లూర్ మండల అధ్యక్షుడు రవి ప్రకాష్, గంగాధర్ గౌడ్,మాక్లూర్ సర్పంచ్ వెంకటేశ్వర్ రావు,చిన్నాపూర్ సర్పంచ్ పుప్పాల చిన్నయ్య,మాజీ సొసైటీ చైర్మన్ అశోక్,మాజీ సర్పంచ్ రాజేందర్, ఉపసర్పంచ్ ఆరిఫ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి అందరూ సహకరించాలి

**- కింగ్స్ యూత్ అధ్యక్షుడు విజయ్ జెట్టి**

సూర్య,బీర్కూర్



గ్రామాన్ని అందరి సహకారంతో అభివృద్ధి చేసుకోవడానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని కింగ్స్ యూత్ అధ్యక్షుడు విజయ్ జెట్టి తెలిపారు. ఆదివారం కిష్టాపూర్ గ్రామంలో కింగ్స్ యూత్ ఆధ్వర్యంలో నూతన సర్పంచు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు ఘనంగా సన్మానించారు. యూత్ అధ్యక్షుడు విజయ్ జెట్టి మాట్లాడుతూ అందరి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోవాలని, ఎన్నికల సమయంలోనే నీ పార్టీ, నా పార్టీ అని ఆ తర్వాత అందరూ కలిసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకొని ముందు తరాలకు ఆదర్శప్రాయంగా ఉండాలని ఆయన తెలిపారు. రాబోవు రోజులలో ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చుదిద్దుకుందామని ఆయన తెలిపారు. కింగ్స్ యూత్ రాజకీయాలకు అతీతంగా యువతకు, పేదలకు సహాయపడడానికి ముందుంటుందని మాత్రమే గుర్తుంచుకోవాలని ఆయన తెలిపారు. గతంలో గ్రామంలో అనేకమైనటువంటి సహాయ సహకారాలు అందించామని రాబోవు రోజులలో మరింతగా ముందుకు సాగుతామని తెలిపారు. అనంతరం గెలిచినటువంటి సర్పంచి, వార్డు సభ్యులకు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కింగ్స్ యూత్ ఉపాధ్యక్షుడు భాస్కర్, సభ్యులు సాయి, శ్రీధర్, నర్సారెడ్డి, చారి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం వస్తే జడ్పిటిసి గా పోటీ చేస్తా

**- బిజెపిలో చేరిన కొండా మీరాతాయి**

సూర్య , నాగిరెడ్డి పేట్



మండలంలోని చినూర్ గ్రామానికి చెందిన కొండా మీరాతాయి, ఆదివారం భారతీయ జనతా పార్టీలో చేరారు. కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ విక్రమ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజు, బిజెపి రాష్ట్ర నాయకుడు బాణాల లక్ష్మారెడ్డి,ల ఆధ్వర్యంలో కొండా మీరాతాయి కి భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొండా మీరాతా యి మాట్లాడుతూ.. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపిలో చేరినట్లు ఆమె తెలిపారు. నాగి రెడ్డిపేట్ మండల జడ్పిటిసి స్థానానికి అవకాశం వస్తే బిజెపి తరఫున బరిలో ఉంటానని తెలిపారు. మండలంలో విద్యా, వైద్యం, రైతులా సంక్షే మానికి తన వంతుగా సేవా చేస్తానని తేలిపారు. ఈ కార్యక్రమంలో నేరళ్ళ ఆంజనేయులు,రంజిత్ మోహన్, బాపూ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అరుణతార, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు,లింగ రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు హనుమాన్లు,విష్ణు, సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

## బంగారి నగల కోసమే వృద్ధురాలు హత్య

**(మొదటి పేజి తరువాయి)**

లేపి ఇంట్లోకి ప్రవేశించి సులోచనను చేతులతో మూతి పైన గుద్ది స్పృహ కోల్పోగానే ఆమె పైనున్న నగలను తీసుకొని సులోచనను చంపివేసి మూడు తులాల పుస్తెలతాడు,చెవి దుద్దులు,చేతి ఉంగరం మొత్తం నాలుగు తులాల బంగారి అభరణాలను దోచుకెళ్లి రారని అన్నారు. మృతురాలు కుమారుడు రాజు ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డి సీఐ రాజిరెడ్డి ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించి గ్రామానికి చెందిన ముద్దెరబోయిన కుమార్ హత్య నేరానికి పాల్పడినట్లు ఇన్వెస్టిగేషన్లో తెలిందన్నారు.నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారణ చేయగా నేరాన్ని ఒప్పుకున్నట్లు పేర్కొన్నారు.నిందితుడు గ్రామంలో అవారగా తిరుగుతూ చిన్నచిన్న గొడవలల్లో తల దూర్చడం,గ్రామంలో చిల్లర దొంగతనాలు చేస్తూ ఉండేవాడని అన్నారు. నిందితుడి దగ్గర నుండి నాలుగు తులాల బంగారు ఆభరణాలను రికవరీ చేయడం జరిగింద న్నారు.హత్య చేయబడిన 24 గంటల్లోనే కేసు చేదించిన ఎల్లారెడ్డి సీఐ రాజిరెడ్డి, లింగంపేట ఎస్సై దీపక్ కుమార్,కానిస్టేబుల్ రమేష్,సంపత్,జిత్య నాయక్, జేవ్వి నాయక్ లను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు. నిందితున్ని రిమాండ్ కు తరలించామన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలి

**(మొదటి పేజి తరువాయి)**

సర్పంచ్ అభ్యర్థులు నిరాశ చెందకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు.ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల ఆదరణ పొందిందని తెలిపారు.ప్రజలు కాంగ్రెస్ వైపే చూస్తున్నారని పేర్కొంటూ,రానున్న ఎంపీటీసీ,జెడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుద్దులం గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నర్సాగౌడ్,బాలకృష్ణ, అనిల్,ఉప సర్పంచ్ నరేష్,వార్డ్ మెంబర్ లు దొడ లక్ష్మి,లక్కం మనోజ్ రెడ్డి,హారిక, సంతోష్ రెడ్డి,భూషణ్ రెడ్డి,వాల్గొట్ లక్ష్మి తదితరులు ఉన్నారు.

## నూతన సంవత్సరం ఆనందంగా జరుపుకోవాలి...

**(మొదటి పేజి తరువాయి)**

కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రధాన కూడళ్లలో ప్రత్యేక పోలీస్ బృందాలు వాహనాల తనిఖీలు నిర్వహిస్తాయని తెలిపారు.పోలీసుల అనుమతి లేకుండా ఎక్కడా నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించరాదని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఫామ్ హౌస్లు, క్లబ్బులు, గేటెడ్ కమ్యూనిటీలలో అనుమతి లేకుండా వేడుకలు నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు భయాందోళన కలిగించే క్రాకర్స్, టపాసులు, అధిక శబ్దం కలిగిన డీజేలు, "ఆర్.కే స్ట్రా" సౌండ్ సిస్టమ్‌ల వినియోగం పూర్తిగా నిషేధించబడిందని తెలిపారు. శబ్ద కాలుష్యం వల్ల వృద్ధులు, అనారోగ్యంతో బాధపడేవారికి ప్రాణాపాయం కలగవచ్చని పేర్కొన్నారు.జిల్లాలోని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, రహదారులు బ్లాక్ చేయడం, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆస్తులను ధ్వంసం చేయడం, నిషేధిత డ్రగ్స్, గంజా వంటి మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగానికి పాల్పడితే నాన్–బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.న్యూ ఇయర్ ఆఫర్ల పేరిట జరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బహిరంగ ప్రదేశాలు, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవించడం నిషేధం.మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం – డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే కఠిన చర్యలు తప్పవు.మైనర్లకు వాహనాలు ఇవ్వడం, మైనర్లకు మద్యం విక్రయించడం నేరం.ట్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ తొలగించిన వాహనాలు, శబ్ద కాలుష్యం చేస్తే వాహనాలు సీజ్ చేయబడతాయి.ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, గుంపులుగా రోడ్లపై తిరగడం చేయరాదు.డీజేలు, టపాసులు, అధిక శబ్ద పరికరాలు పూర్తిగా నిషేధం.న్యూ ఇయర్ ఆఫర్ల పేరిట ఆన్లైన్‌లో అపరిచితులకు బ్యాంక్ వివరాలు, పిన్ నంబర్లు ఇవ్వవద్దు.అత్యవసర పరిస్థితుల్లో స్థానిక పోలీస్ అధికారులను లేదా డయల్ 100 కు సంప్రదించాలి.గమనిక జిల్లా ప్రజలు పోలీస్ శాఖ చేపడుతున్న ముందస్తు చర్యలకు సహకరించి, చట్టాన్ని గౌరవిస్తూ నూతన సంవత్సరాన్ని సురక్షితంగా, శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.మీ ఆనందం మీ కుటుంబానికి గర్వకారణంగా ఉండాలి గానీ, బాధకు కారణం కాకూడదు.

## రోహిత్ ని సన్మానించిన నవీనరెడ్డి

సూర్య ఇందూర్



హైదరాబాద్ గాంధిభవన్ లో ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి అద్యక్షుడు మోత రొహిత్ ప్రమాణ స్వీకారంలో పాల్గొని ఘనంగా సన్మానించిన యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర మాజీ కార్యదర్శి నవీన్‌రెడ్డి

సూర్య



# యువత రాజకీయాల్లోకి రావాలి కామారెడ్డి డిసిసి అధ్యక్షుడు మల్లికార్జున్

**సూర్య నిజాంసాగర్**



ప్రజా సేవ చేసేందుకు యువత రాజకీయాల్లోకి రావాలని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ అన్నారు. ఆదివారం నిజాంసాగర్ మండల కేంద్రానికి వచ్చిన ఆయనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యువకులు ఘన స్వాగతం పలికారు. పలువురు యువకులు ఆయనను కలిశారు.అనంతరం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.జిల్లాలో యువతీ యువకులు ప్రజలకు సేవ చేయాలనే మంచి సంకల్పంతో స్వచ్ఛందంగా రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. విద్యావంతులైన యువతీ యువకులు రాజకీయాల్లోకి వస్తే గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తాయి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళల ప్రజల పక్షాన పోరాడుతుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ యువతను రాజకీయాల్లోకి ప్రోత్సాహిస్తుంది అన్నారు. యువకుడినైన తనను చిన్న వయసులో కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించింది అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పార్టీ కోసం పని చేసుకుంటూ పోతే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, పార్టీ కోసం పని చేసిన వారిని అధిష్టానం గుర్తించి పదవులను ఇస్తుంది అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందు తాయి అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుంది అన్నారు. జిల్లాలో జరిగిన గ్రామపంచాయతీల సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో విజయం సాధించి విజయ డంకా మోగించారు అన్నారు. భవిష్యత్తులో ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులే గెలుపొందుతారు అన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అందరూ కలసి కట్టుగా ఉంటూ పార్టీ కోసం పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలను, నాయకులను అధిష్టానం గుర్తిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బంజపల్లి సర్పంచ్ ఏలే సుగుణమ్మ, అచ్చంపేట్ సర్పంచ్ లక్ష్మయ్య, వడ్డేపల్లి సర్పంచ్ బొజ్జ అంజయ్య, మల్లూరు తాండ సర్పంచ్ నారాయణ, సుల్తాన్ నగర్ సర్పంచ్ బ్రహ్మం, మాజీ సర్పంచ్ మంద బలరాం, గోర్గల్ మాజీ ఉపసర్పంచ్ రామా గౌడ్, పండరి, ఉప సర్పంచ్ అనీస్ పటేల్, బంగ్ల ప్రవీణ్, కరణం శ్రీనివాస్, అంజయ్య, గాండ్ల రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాము రాథోడ్, అజార్, ముజీబ్, షేక్ తషాద్, రాములు, రమేష్ గౌడ్, మౌలాజీ, బుడిమి శ్రీనివాస్, రహిమాన్, కిషోర్ కుమార్, బాల్ సాయిలు చిరంజీవి లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్లయ్య చెరువు సుందరీకరణ పనులకు శ్రీకారం

**సూర్య బాన్సువాడరూరల్**



బాన్సువాడ పట్టణంలోని టీచ ర్స్ కాలనీ 13వ వార్డు పరిధిలో ఉన్న ఎల్లయ్య చెరువు సుందరీ కరణ పనులకు ఇటీవల ఘనంగా శంకుస్థాపన జరగగా,ఆదివారం పనులు ప్రారంభమయ్యాయి. ఈ అభివృద్ధి కార్యక్రమం బాన్సువాడ పట్టణ రూపురేఖలను మార్చే దిశగా కీలకమైన అడుగు గాస్థానికులు అభిప్రాయపడుతున్నారు. బాన్సువాడ అభివృద్ధి ప్రదాత పోచారం శ్రీనివాసరెడ్డి సారథ్యంలో, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు చేతుల మీదుగా ఈ సుందరీ కరణ పనులకు శంకుస్థాపన జరిగింది.ఈ కార్యక్రమం ద్వారా చెరువు పరిసర ప్రాంతం మరింత సుందరంగా,ప్రజలకు ఉపయుక్తంగా మారనుంది.ఈ సందర్భంగా యువ నాయకుడు మొహమ్మద్ గౌస్ మాట్లాడుతూ,బాన్సువాడ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తున్న పోచారం శ్రీనివాసరెడ్డికి,కాసుల బాలరాజు కి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.ఎల్లయ్య చెరువు సుందరీ కరణ పనులు పూర్తయిన అనంతరం బాన్సు వాడ పట్టణం మాత్రమే కాకుండా,ముఖ్యంగా టీచర్స్ కాలనీ ప్రాంతం మోడల్ కాలనీగా రూపుదిద్దు కుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.స్థానిక ప్రజలు అభివృద్ధి పనులపై హర్షం వ్యక్తం చేస్తూ, ఇది పర్యావరణ పరిరక్షణతో పాటు పట్టణ సౌందర్యాన్ని పెంచేలా ఉంటుందని పేర్కొన్నారు. ఎల్లయ్య చెరువు సుందరీకరణతో బాన్సువాడ పట్టణానికి మరో గుర్తింపు లభించనుందని వారు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

## బస్వాపూర్ గ్రామాన్ని సందర్శించిన వైద్య బృందం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని బస్వాపూర్ గ్రామాన్ని ఆదివారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు సందర్శించారు. గ్రామాన్ని డాక్టర్ సయ్యద్ అక్బర్ హసన్, డాక్టర్ ఫైజల్ ఆధ్వర్యంలో వైద్య బృందం సందర్శించి స్థానిక ప్రజా ప్రతినిధులను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా వైద్యం చేయడానికి ప్రతినెల పదవ తేదీ గ్రామానికి రానున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తుడుం పద్మ స్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకుల రాజిరెడ్డి, బాల్యాల సుదర్శన్, బాగారెడ్డి,వార్డు మెంబర్లు తుడుం రవి, ఉదయ్ శర్మ, యువకులు సముద్రాల కిరణ్, చింతనూరి వెంకటేష్,రోహిత్,జిట్ట రాజు తదితరులు పాల్గొన్నారు

## ఆలయాల నిర్మాణాలకు ఎమ్మెల్యే సహకారం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీ నగర్ తండాలోని సేవాలాల్ మరి యు దుర్గామాత ఆలయాలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి సొంత నిధులతో సేవలాల్ మరియు దుర్గమ్మ ఆలయాల నిర్మాణంకు ఆదివారం స్లాబ్ పార్టీ నాయకులు వేయించారు.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్, ప్రధాన కార్యదర్శి అత్తెల్లి తిరుమలేష్, గ్రామాధ్యక్షులు కుమ్మరి నరేందర్, మోతే ప్రమీల, ప్రకాష్ నాయక్ ప్రవీణ్ గౌడ్, హరి రామ్, మోహన్ రెడ్డి, ఎల్లయ్య, నాగభూషణం చంద్రశేఖర్ గౌడ్ లక్ష్మీ నగర్ తండా సేవాలాల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపీ అరవింద్ సమక్షంలో సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు బిజెపిలో చేరిక

**సూర్య రెంజల్**




నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సమక్షంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు బిజెపిలో చేరినట్లు మండల భాజపా అధ్యక్షులు,నీలా సర్పంచ్ క్యాతం యోగేష్ తెలిపారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎంపీ అరవింద్ సమక్షంలో దూపల్లి సర్పంచ్ ధనూర్ నర్సవ్వ అబ్బయ్య మరియు ఉపసర్పంచ్ కర్రె రాణి తో పాటు నీలా గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ మరియు ఏడుగురు వార్డు సభ్యులు, నీలా గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఎంపీ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకై కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ, గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఎంపీ సహకారంతో సాధ్యమవుతుందని, భారతీయ జనతా పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దూపల్లి వార్డ్ సభ్యుడు అజయ్, బిజెపి నాయకులు మోహన్ రెడ్డి, గంగాధర్, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## డ్రైనేజీ మరమ్మత్తు పనులు ప్రారంభం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలోని భారతమాత విగ్రహం దగ్గర డ్రైనేజ్ సమస్యను గుర్తించిన గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గ సభ్యులు ఆదివారం మరమ్మత్తులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేపూరి రాణి రాజు, ఉపసర్పంచ్ వినోద్ గౌడ్, విడిసి అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి వార్డు సభ్యులు శశికుమార్, మన్నే కళ్యాణి రవి, కూతురు రాజు, దొంకేని సులోచన రమేష్,వి డి సి కార్యదర్శి నాగర్తి చిన్న భూమ్ రెడ్డి, సూపర్ వైజర్ సంతోష్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ అరవింద్ ను కలిసిన ఉపసర్పంచ్

**సూర్య రెంజల్**



నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ను రెంజల్ మండల కేంద్రానికి చెం దిన ఉపసర్పంచ్ చీలం మానస రాకేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నిజామాబాద్ లో బిజెపి సర్పంచ్, ఉప సర్పంచ్ ల ఆత్మీయ సమ్మేళనం కార్యక్ర మంలో భాగంగా పాల్గొన్న ఎంపీ అరవింద్ ను ఉపసర్పంచ్ కలిశారు. గ్రామ అభివృద్ధిలో కొరకు, ఎంపీ నిధులను అందించి గ్రామ అభివృద్ధి తోడ్పాటుకు కృషి చేసి సహాయ సహకారాలు అందించాలని ఎంపీని కోరారు. కలిసిన వారిలో నీలా సర్పంచ్ క్యాతం యోగేష్, వార్డ్ సభ్యుడు శ్రీనివాస్, బిజెపి కార్యకర్త రాకేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## డ్రైనేజీ పనులను ప్రారంభించిన వార్డు సభ్యుడు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక 14వ వార్డులో ఆదివారం డ్రైనేజీ పనులను వార్డు సభ్యుడు జ్ఞాన ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు పరిధిలో మురికి కాలువలు లేక చెత్తాచెదారంతో పేరుకుపోయాయని, గత రెండు సంవత్సరాలుగా పాలకులు లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొని పిచ్చి మొక్కలను తొలగించి, మురికి కాల్వల నిర్మాణ పనులను చేపట్టినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పొట్టి గిని శంకర్, నాయకులు డప్పు రవి తదితరులు ఉన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య వేల్పూర్**



జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేల్పూర్ మండల కేంద్రంలో పార్టీ కార్యాలయం లో మండల అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించరూ. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు స్వాగతించారని అన్నారు. 70 సంవత్సరాల పాలనలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్లిందని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వర్ని లో కాంగ్రెస్ పార్టీ నిరసన

## - గాంధీ పేరు తొలగింపుపై ఆందోళన

**సూర్య బాన్సువాడ**

వర్ని మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ముందు గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్ర వారం రోడ్డుపై ధర్నా చేపట్టి నిర సన వ్యక్తం చేశారు. 141వ కాంగ్రె స్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరి ంచుకుని నిర్వ హించిన ఈ నిరసన కార్య క్రమం గాంధీ పేరును ఉపాధి హామీ పథకం నుంచి తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ సాగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, పిసిసి డెలిగేట్ డాక్టర్ కూనీపూ ర్ రాజారెడ్డి మాట్లాడు తూ, 1885లో భారతీయు లందరూ ఒకటనే నినాదంతో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేశారని గుర్తు



చేశారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యమంలో మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి మహాను భావులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. జాతిపిత మహాత్మా గాంధీ పేరును ఉపాధి హామీ పథకం నుంచి తొలగించడం సిగ్గుచేటని, ఇది బీజేపీ ప్రభుత్వం చేస్తున్న చిల్లర రాజకీయాలకు నిదర్శ నమని వారు విమర్శించారు. గాంధీ పేరు కొన సాగించే వరకు కాంగ్రెస్ పార్టీ ఊరుకునేది లేదని, అవసరమైతే పోరాటాన్ని మరింత తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు. నిరసన కార్య క్రమంలో వెలగపూడి గోపాల్, మహమ్మద్ భారీ, కళాల్ గిరి, సర్పంచులు కనకదుర్గ రవి, పెద్ద సాయులు, ఆనంద్, లక్ష్మణ్, హరిసింగ్, అంబర్ సింగ్, శ్రీనివాస్, ఉపసర్పంచులు దారం బాబు, లడ్డు, మంగ్త్, బాలాగౌడ్, రాములు, శివకు మార్, కరీం, కృష్ణారెడ్డి, అహ్మ ద్, హనుమంత రావు, మారు తి, రాజు, ముక్తార్, జవహర్ సింగ్, పీర్యా, శ్రీనివాస్, బాబు, సరిచంద్, సద్దాం, రమేష్, లచ్చి రామ్, వెంకటి, బాలరామ్, గంగా ధర్, బాలాజీ, గంగారం, గిరి సవీన్, శంకర్, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగ గా అయ్యప్ప పడిపూజ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని అభినవ సీతారామచంద్ర స్వామి ఆలయం లోశనివారం రాత్రి జరిగిన అయ్యప్ప పడిపూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. తాళ్ల నర్సయ్య స్వామి ఇట్టి పూజా కార్యక్రమాన్ని నిర్వహిం చారు. స్థానిక గురుస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పడిపూజలో ఆలయ పూజారి పురోహితులు కరుణాకర్ శర్మ, పవన్ శర్మ ఆధ్వర్యంలో ముందుగా స్వామివారికి పలు రకాల అభిషేకాలు నిర్వహించి, అనంతరం మెట్ల పూజ నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. వివిధ గ్రామాల నుండి మాలాధారణ స్వాములు, భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చారు. అనంతరం అయ్యప్ప భక్తులు భక్తి పాటలకు నృత్య లు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

**సూర్య కామారెడ్డి టౌన్**



2026 నూతన సంవత్సర కామారెడ్డి నియోజకవర్గం క్యాలెండర్ ను తెలం గాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. హైదరాబా ద్ లో జరిగిన కార్యక్రమంలో కామారెడ్డి నియోజకవర్గంకు చెందిన టిపీ సీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి రూపొందిం చిన క్యాలెండర్ ను విడుదల చేశారు. కామారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పటిష్ట తకు కృషి చేయాలనీ టిపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశిం చారులి. రాబోయే మున్సిపల్, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలుపించుకోనేలా కృషి చేయాలనీ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుక వెళ్లాలని అకాంక్షించారు. నూతన సంవత్సర క్యాలెండర్ లో కాంగ్రెస్ పథకాలు, అభివృద్ధి పనులు పొందుపరచడం సంతోషంగా ఉందని పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని అభినందిం చారు . ఈ కార్యక్ర మంలో కామారెడ్డి తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందు ప్రియా, తాజా మాజీ కౌన్సిలర్లు, పంపరి శ్రీనివాస్, శంకర్ రావు, జూలూరి సుధా కర్, తాటి ప్రసాద్, సాయిబాబా, సలీం, గడ్డమీది మహేష్, చాట్ల వంశీ, రంగా రమేష్ గౌడ్, గౌరీ నవీన్, సేవాదళ్ అధ్యక్షులు మహేష్, పాల్గొన్నారు.

## గెలిచిన బిఆర్ఎస్ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను సన్మానం

### - బారాస మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే వ్యవసాయ క్షేత్రం నందు ఆదివారం ఎల్లారెడ్డి మండలంలో పంచాయితీ ఎన్నికల్లో గెలిచిన బి ఆర్ఎస్ సర్పం చులు, ఉప సర్పంచ్లు , వార్డు సభ్యులను తన వ్యవసాయ క్షేత్రంలో శాలు వాలతో సన్మానించారు ఎల్లారెడ్డి బారాస మాజీ ఎమ్మెల్యే జాజాల సురేంద ర్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు మళ్లీ కెసిఆర్ కావాలని కోరుకుంటూ న్నారని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడం చాలా సంతోషమని హర్షం వ్యక్తం చేసారు..సర్పంచ్ లు, ఉపసర్పంచ్లు, వార్డు మెంబర్ లకు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇదేవిధంగా రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి , మాజీ సొసైటీ చైర్మన్ కాసాల శ్రీనివాస్ రెడ్డి , ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ గుప్తా యువ నాయకుడు బబ్లు, పడమటి దయాకర్ , పృథ్వి అరవింద్ గౌడ్ తిమ్మారెడ్డి బుజ్జిగారి గంగారెడ్డి మల్కాపూర్ రఘు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూస్తాం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలో ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడ డమే తమ కర్తవ్యమని, వార్డు సభ్యులు కర్రోళ్ల రాజు, వేణు కుమార్ చెప్పారు. ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఎస్పీ గార్డెన్ ఫంక్షన్ హాల్ కు సంబం ధించిన పన్నులు చెల్లించాలని, ఫంక్షన్ హాల్ నిర్మాణంలో జరిగిన అవకత వకలపై, ప్రజా ప్రతినిధులుగా మేము అడిగిన ప్రశ్నలకు ఫంక్షన్ హాల్ యజమాన్యం సమాధానం చెప్పలేక, మాపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం వారి దివాళాకోరుతనానికి నిదర్శనం అన్నారు. పన్ను కట్టమంటే రాజకీయ కక్షా ఎలా అవుతుందని, గ్రామ పంచాయతీకి కట్టాల్సిన పన్నులు కట్టమని అడగడం వార్డు సభ్యులుగా తమ బాధ్యత అని, అప్పట్లో ఫంక్షన్ హాల్ ను ఉచితంగా పార్టీ మీటింగ్లకు వాడుకున్నారని ఆరోపిస్తున్నారంటే అప్పుడు మీరు పన్నులు కట్టకుండా ఉండటానికి ఆనాటి పాలకులకు ముడుపులు చెల్లించారని, దానిని కప్పిపుచ్చుకోవడానికి అప్పుడు అధికారులకు సహక రించిన మీరు, ఇప్పుడు నిబంధనల ప్రకారం నడుచుకోమంటే భుజాలు తడుముకుంటున్నారని ఆరోపించారు.

## మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య రెంజల్**



మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవం పురస్కరిం చుకొని జెండాను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ ఆవిష్కరణ చేపట్టారు. ఆదివారం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ 1885లో డిసెంబర్ 28వ తేదీన పార్టీని ఆవిర్భావం చేయడం జరిగిం దని, 140 సంవత్సరం జెండాను ఎగురవేసి ఆవిర్భవ దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పేరును తొలగిస్తూ, బిజెపి ప్రభు త్వం కుట్రలు పన్నుతుందని అన్నారు. ఉపాధి హామీ కొనసాగించి నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క గొప్పతనం అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా గాంధీ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల సర్ప ంచ్లు ధనుంజయ్, మాధవ్, ఉపసర్పంచ్ అఫ్జల్ ఖాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిబాబా గౌడ్, సిహెచ్ రాములు, కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఎల్ రాజు, మండల కిషన్ సెల్ అధ్యక్షులు సురేందర్ గౌడ్, మహిళా నాయకురాలు ఇంద్రారెడ్డి, మాజీ ఎంపిటిసి కవిత, డైరెక్టర్ కుర్మ శీను, కాంగ్రెస్ నాయకులు హాజీ ఖాన్, రవి, సాయిలు, వినోద్, రమేష్, వెంకట్, సాయ గౌడ్, అనిల్, సమీ, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## గాంధీ పేరు తొలగింపుకు బిజెపి పన్నాగం

**సూర్య వేల్పూర్**



కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడానికి పన్నాగం చేస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సారెడ్డి ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం ఇట్టి చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని లేనియెడల దేశవ్యాప్త ఉద్యమాలు చేస్తామని అన్నారు. దేశానికి స్వతంత్రం తెచ్చిన గాంధీ పేరుని తొలగించడం కేవలం కాంగ్రెస్ పార్టీపై కుట్ర సాధింపు చర్యలు అని అన్నారు. మన దేశానికి స్వతంత్రం తెచ్చిన జాతిపితను ఉపాధి పథకంలో చేర్చుకోవడంపై బీజేపీకి వచ్చిన నష్టమేమిటో తెలియ చెప్పాలని డిమాండ్ చేశారు. దీనిపై వేల్పూర్ మండల కేంద్రంలోని ఏఐసీసీ పిలుపుమేరకు పిసిసి ఆదేశాల మేరకు వేల్పూర్ గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుట్టి మధు నేరెళ్ల రాజేశ్వర్ రమణ నూతన సర్పంచులు ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నూతన సర్పంచ్, ఉపసర్పంచ్ లకు సన్మానం

**సూర్య బీర్కూర్**



బీర్కూర్ గ్రామానికి చెందిన 1986-87 సంవత్సర పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో బీర్కూరు గ్రామానికి చెందిన సర్పంచ్ ధర్మతేజ, ఉప సర్పంచ్ కులకర్ణి పరమేష్ లకు ఘనంగా సన్మానం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మాతో చదువుకున్న స్నేహితుడు బీర్కూరు గ్రామపంచాయతీకి ఉపసర్పంచిగా ఎన్నికవ్వడం చాలా సంతోషకరమైన విషయమని, రాబోవు రోజులలో గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడానికి మా స్నేహితుడి తో పాటు మేము పాలుపంచుకుంటామని పూర్వ విద్యార్థులు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ గుప్తా, క్యాకయ్య, శ్రీధర్, శ్రీనివాస్, రామ్ జెట్టి, అశోక్ తదితరులు ఉన్నారు.

# పొలిటికల్ హీట్

## -నాయకులకు స్థానిక పరీక్ష -ప్రధాన పార్టీలకు సవాల్ గా స్థానిక ఎన్నికలు

## -వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్న నేతలు -అధికార పార్టీని వెంటాడుతున్న గ్రూపు రాజకీయాలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

స్థానిక ఎన్నికల హీట్ రోజు రోజుకు పెరిగి పోతుంది. తెలంగాణలో స్థానిక సంస్థల పదవీ కాలం ముగిసిన రెండేళ్లకు సర్పంచుల ఎన్నిక లను ప్రభుత్వం నిర్వహించింది. కాగా 12 వేల పైగా గ్రామపంచాయతీలు ఉంటే 7 వేలకు పైగా స్థానాల్లో కాంగ్రెస్ గ్రామపంచాయతీ సీట్లను గెలుచుకుంది. అయితే ఈ ఎన్నికలలో బీఆర్ఎస్ గట్టిగానే పోటీ ఇచ్చింది. కాగా బీజేపీ సైతం గ్రామ స్థాయిలో తమ సత్తాను చాటుకొని మును పటి కంటే పల్లెలో మెరుగుపడిందని చెప్పవచ్చు. కాగా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది అయితే అలా కుదరకుండానే సర్పంచి ఎన్నికలు నిర్వహించ చడంతో అధికార పార్టీకి భారీగానే నష్టం జరిగిందని చెప్పవచ్చు.

**- నాయకులకు స్థానిక పరీక్ష...!**

కామారెడ్డి జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీల లో జిల్లా, నియోజకవర్గం స్థాయి, ఇతర పదవులు అనుభవిస్తున్న నాయకులకు స్థానిక ఎన్నికలు పెద్ద పరీక్షగా మారాయి. పార్టీని గెలిపించేలా చూడాలని అధిష్ఠానాలు సూచించడంతో ఇక్కడ స్థానిక నాయకులు పట్టు కోసం పొట్లు పడాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో మొన్నటి సర్పంచి ఎన్నికలలో గెలిచిన అభ్యర్థులను కాపాడుకునే పనిలో పడ్డారు. ఆత్మీయ సన్మానాలు, సభల పేరుతో చేజారకుండా చూస్తున్నారు. అధికార కాంగ్రెస్ తో పాటు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు సైతం సమావేశాలు ఏర్పాటు చేసుకొని కేడర్ ను కాపాడుకునే పనిలో పడ్డారు. కాగా కొంత అధికార పార్టీ మీద వస్తున్న వ్యతిరేకత, అలాగే మిగతా పార్టీల్లోనూ కార్యకర్తల్లో ఉన్న అసంతృప్తి ని తొలగించడం కోసం వివిధ ప్రయత్నాలు చేస్తున్నారు. కాగా కామారెడ్డిలో ప్రధాన నాయకులుగా చెప్పుకునే వారందరికీ స్థానిక ఎన్నికలు సవాల్ గా మారాయి. ఒకవేళ సత్తా చాటకపోతే తమ పదవులకు ఎసరు వస్తుందనే భయంలో ఉండి తమ వైపు తిప్పుకునే ప్రణాళికలు రచిస్తున్నారు. ఎన్నడూ పట్టణం దాటి వెళ్లని నాయకులు ఇప్పుడు పల్లెలకు పయణం అవుతున్నారు.

– ప్రధాన పార్టీలకు సవాల్ గా స్థానిక ఎన్నికలు ప్రధాన రాజకీయ పార్టీలకు స్థానిక ఎన్నికలు సవాల్ గా మారాయి. సర్పంచి ఎన్నికలు ముగిసిన వెంటనే ఎంపిటీసి, జడ్పిటీసీ ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వం మొదటగా చూసిన ఎందుకో వెనుకడుగు వేసినట్లు అయింది. అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకున్న తరువాత ఎంపీటీసి, జడ్పిటీసీ ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పడంతో ఆ ఎన్నికలు కాస్త ఆలస్యమయ్యేలా ఉన్నాయి. అయినప్పటికీ గ్రామాల్లో మరింత బలపడడం కోసం అధికార పార్టీ ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. అలాగే సహకార సంఘాల పదవీ కాలం గతంలోనే ముగిసింది. అయితే ఇన్ ఛార్జి గా బాధ్యతలు ఇస్తూ వచ్చింది. సర్పంచి ఎన్నికల అనంతరం డీసీసీబీలను రద్దు చేసింది. ఇప్పుడు ఆ సహకార ఎన్నికలను సైతం నామినేటేడ్ పద్ధతిలో కమిటీలను ఎంపిక చేయాలనే యోచనలో ఉంది. ఇలా చేస్తే అధికార కాంగ్రెస్ పార్టీ గ్రామాల్లో మరింత బలోపేతం అయ్యే అవకాశం ఉంది. దీంతో అటు సర్పంచులు, ఇటా నామినేటేడ్ పదవులను ఎంపిక చేసి అప్పుడు ఎంపిటీసి, జడ్పిటీసీ ఎన్నికలు నిర్వహిస్తే తమకు మేలు జరుగుతుంది అత్యధిక స్థానాల్లో గెలవాలనే ప్రణాళిక అని పలువురి విశ్లేషకులు పేర్కొంటున్నారు. కాగా ఎంపిటీసి, జడ్పిటీసీ ఎన్నికల నాటికి మరిన్ని సంక్షేమ పథకాలను ప్రకలకు అందించేలా చేసి ఆ తరువాత ఎన్నికలలో కి వెళ్తే మెరుగైన స్థానాలు సాధించవచ్చనే ఆలోచనలో ఉన్నారు. కాగా స్థానిక ఎన్నికల్లో గెలవడానికి అధికార, ప్రతిపక్ష పార్టీలు వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి. ఇదిలా ఉంటే అధికార పార్టీలో గ్రూపు రాజకీయాలు వెంటాడుతున్నాయి. కామారెడ్డిలో రెండు గ్రూపులుగా అధికార పార్టీ విడిపోయి పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ పద్ధతి ఇలానే ఉంటే రానున్న రోజుల్లో కామారెడ్డిలో మున్సిపల్ పై ప్రభావం తప్పదని పలువురు పేర్కొంటున్నారు. ఒకవేళ ప్రభుత్వం ముందుగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాల్సి వస్తే కామారెడ్డిలో అధికార పార్టీ భంగపాటు తప్పదని పలువురు పేర్కొంటున్నారు. 49 వార్డులు ఉన్న మున్సిపల్ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి ఇటు బీజేపీ సైతం పక్కాగా వ్యూహంతో ఉంది. కాంగ్రెస్ గ్రూపు రాజకీయాలు, అటు బీఆర్ఎస్ అసంతృప్తుల నడుమ బీజేపీ పట్టణంలో జెండాఎగురవేయాలని చూస్తుంది. ఆ దిశగా ఇప్పటికే కార్యాచరణతో రంగంలోకి దిగారు. మొన్నటి సర్పంచుల ఎన్నికల ఫలితాలతో బీజేపీ పట్టణంలో పాగా వేయడానికి సిద్ధమవుతుంది. ప్రధాన పార్టీలన్నీ పట్టణం పై ఫోకస్ పెట్టినా రాజకీయ పరిణామాలతో పట్టణ ప్రజలు ఎవరికో పట్టం కట్టనున్నారో మరికొన్ని రోజుల్లో తేలనుంది. కాగా సర్పంచుల ఎన్నికల ఫలితాలతో అన్ని పార్టీలలో పొలిటికల్ హీట్ పెరిగిపోయింది. ఎప్పుడూ ఏ ఎన్నికలు వచ్చినా సత్తా చాటేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి ఊరేగింపు

**సూర్య బీబీపేట్**



మండల కేంద్రంలో ఆదివారంనాడు ఆలయంలో ఉదయం గణపతి హోమము,అష్టాభిషేకం,కలభిషేకం,దీపారాధన తో పాటు స్వామి వారిని అంగరంగ వైభవంగా బీబీపేట్ మండల కేంద్రంలోని ప్రధాన విదులగుండా టపాకాయలు కాల్చుకుంటూ, డీజే సప్పులతో, ఆటపాటలతో పాటలతో ఊరేగింపు జరిగింది . మాత మాత స్వాములు ఏకరుపు దుస్తులతో ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం స్వామివారి ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవ సంఘం అధ్యక్షులు చందుపట్ల విట్టల్, కార్యదర్శి భాశెట్టి నాగేశ్వర్, కోశాధికారి పరశురామ గౌడ్, గురు స్వామి చంద్రశేఖర్, సర్పంచ్ ఉప్పల సాద్విక సాయినాథ్ ఉపసర్పంచ్ ప్రశాంత్ కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- వివేకానంద పాఠశాల SSC 1994-95 బ్యాచ్**

**సూర్య కామారెడ్డి టౌన్**




పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో కామారెడ్డి లోని పర్ణిక హోటల్ లో జరిగి నది. వేదమంతరోచరణాల మధ్య ఉపాధ్యాయులను ఆహ్వానించి సన్మానిం చారు. ఈకార్యక్రమంలో C. సత్యనారాయణ సార్, D. వెంకటేశ్వర్ సార్, భార్గవి మేడమ్, విట్టల్ సార్, జయకుమారి మేడం, మరియు ఉపాధ్యాయ బృందం మరియు పూర్వ విద్యార్థులు పాల్గొని విద్యార్థుల కు చక్కని సందేశాన్ని అందించారు. విద్యార్థులు తమ చిన్ననాటి స్మృతులను జ్ఞాపకం చేసుకున్నారు. వాక్యాతగా కాసం రమేష్ వ్యవహరించారు.

## స్వర్గీయ నరసింహారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయం

**- సిపిఐ రాష్ట్ర నాయకురాలు కామ్రేడ్ పశ్యపద్మ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




ఆదివారం నాడు సమయంమధ్యాహ్నం 3గంటలకు కామారెడ్డి పట్టణంలోని పాత GSR కాలేజీ గవర్నమెంట్ హై స్కూల్ రోడ్, కామారెడ్డి లో స్వర్గీయ వీఎల్ నరసింహారెడ్డి ఆదివారం రోజున సంస్మరణ సభ జరుగింది అని సిపిఐ నాయకులు తెలిపారు.అన్ని ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై అతనితో వరికున్న అనుబంధం, ప్రజల, కార్మికుల పట్లవున్న అతని అంకితభావాన్ని మననం చేసుకొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంస్మరణ సభకు సిపిఐ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ పశ్య పద్మ గారు ముఖ్య అతిథిగా హాజరైనారు. వారు మాట్లాడుతూ "వి యల్. నర్సింహా రెడ్డి కామారెడ్డి లో మున్సిపల్, ఆర్టీసీ, హమాలీ, హాస్పిటల్ తదితర కార్మిక పోరాటాలు నడిపి ఎన్నో హక్కులు సాధించడానికి నిరంతరం కృషి చేసిన మహనీయుడు. నక్సలైట్ ఉద్యమకాలంలో అనేక మందికి బెయిల్ ఇప్పించి పేదల వకీల్ గా పేరు ప్రఖ్యాతులు పొందిన వ్యక్తి.ఈ సభకు న్యాయవాదులు వేణుగోపాల్, సిద్దిరాములు, వెంకట్రామరెడ్డి, నవీన్మున్సిపల్ సంఘ నాయకులు లక్ష్మణ్, నర్సింగరావు, సిపిఐ జిల్లా నాయకులు దశరథ్, బాలరాజ్, బివిఎఫ్ నాయకులు సిద్దిరాములు. లెక్చరర్ శంకర్ ఆర్టీసీ నాయకులు వెంకటి గౌడ్, కదిర్, వి. డి దాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన డిసిసి అధ్యక్షుడు మల్లికార్జున్**

**సూర్య నిజాంసాగర్**



జుక్కల్ నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనం గా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ జుక్కల్ నియోజకవర్గంలోని నిజాం సాగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా నినాదాలు చేశారు. అనంతరం ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య ఉద్యమం నుంచి నేటి ప్రజాస్వామ్య పరిరక్షణ వరకు దేశ ప్రజల హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. ప్రజల విశ్వాసమే కాంగ్రెస్ పార్టీకి అసలైన బలమని, అదే శక్తితో దేశ అభివృద్ధి కోసం ముందుకు సాగుతుందని అన్నారు.ఈ ఆవిర్భావ దినోత్సవం సంద ర్భంగా పార్టీ శ్రేణులు మరింత ఐక్యతతో ప్రజాసేవలో నిబద్ధత చూపాలని, కాంగ్రెస్ సిద్ధాంతాలు గ్రామ స్థాయి వరకు బలంగా చేరేలా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఏలే సుగుణమ్మ, లక్ష్మయ్య, బొజ్జ అంజయ్య, నారాయణ, బ్రహ్మం, ఉప సర్పంచ్ అనీస్ పటేల్ , రామా గౌడ్, మాజీ సర్పంచ్లు మంద బలరాం, మాజీ ఉప సర్పంచ్ రామా గౌడ్, పండరి, బంగ్లా ప్రవీణ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాము రాథోడ్, గాంధ్ల రమేష్, కరణం శ్రీనివాస్, అజార్, కిషోర్ కుమార్, మౌలాజీ, ముజీబ్,, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగించడం పై కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన

**సూర్య లింగంపేట్**



ప్రజా సంక్షేమానికి సంబంధించి చట్టాలను రద్దు చేయవద్దని పేద ప్రజల పాలిట కల్ప వృక్షం ఉపాధి హామీ పథకం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్ అన్నారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మహా త్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో నుంచి మహాత్మా గాంధీ గారి పేరును తొలగింపునకు నిరసనగా ఏఐసీసీ,టీపీసీసీ పిలుపు మేరకు ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ మోహన్ ఆదేశాల మేరకు ఆదివారం లింగంపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నారా గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం హయాంలో అట్టడుగు వర్గాల ప్రజలకు మెరుగైన పాలన అందించామని అన్నారు.ప్రజా సంక్షేమానికి సంబంధించిన చట్టాలను రద్దు చేయడం, బలహీనపరచడం బీజేపీ పాలనలో అలవాటుగా మారిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ జొన్నల రాజు, పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,మండల నాయకులు,నగేష్,,రాజేశ్వర్ గౌడ్, ఎల్లమయ్య,రవి గౌడ్,సాయికుమార్,భాస్కర్ గౌడ్,బైరయ్య, లింగంపేట్ మండల అన్ని గ్రామాల సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు మెంబర్ లు,అన్ని గ్రామాల అధ్యక్షులు,మండల వివిధ హోదా లో ఉన్న సీనియర్ నాయకులు యూత్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరాయి పాలన నుంచి దేశాన్ని విముక్తి చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ

**- పార్టీ పట్టణ అధ్యక్షులు పండ్లరాజు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి,పరాయి పాలన నుంచి దేశాన్ని విముక్తి చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పండ్ల రాజు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, కాంగ్రెస్ పార్టీ చారిత్రక ప్రస్థానాన్ని స్మరించుకున్నారు.జెండా ఆవిష్కరణ అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పరస్పరం ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుతూ వేడుకల్లో



పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్య సాధనలో కాంగ్రెస్ పార్టీ పోషించిన కీలక పాత్రను ఈ సందర్భంగా నేతలు గుర్తుచేశారు.పరాయి పాలన నుంచి దేశాన్ని విముక్తి చేసి, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, లౌకికతకు పునాది వేసిన పార్టీ కాంగ్రెస్ అని పేర్కొన్నారు. దేశ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుండి పోరాటం చేస్తోందని, పేదలు, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీగా కాంగ్రెస్ గుర్తింపు పొందిందని తెలిపారు.నేటి పరిస్థితుల్లో రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య బలోపేతమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని వారు స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రజల సమస్యలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ సి డి సి చైర్మన్ కారంగుల అశోక్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నిమ్మ మోహన్ రెడ్డి, సీనియర్ కార్యకర్తలు ప్రతిభా రమేష్, యువజన కాంగ్రెస్ గొడుగుల శ్రీనివాస్ బోటు శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు పాల్గొని ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య, భీంగల్**

భీంగల్ మండల కేంద్రంలో ఆదివారం జాతీయ కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొదిరే స్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు బొదిరే స్వామి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ చరిత్ర, దాని సాధించిన విజయాలు మరియు భారతదేశానికి చేసిన కృషి గురించి వివరించారు. భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత కాంగ్రెస్ పార్టీ దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. పంచవర్ష ప్రణాళికలు,లౌకికవాదం, సామాజిక న్యాయం వంటి సిద్ధాంతాలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిందని చెప్పారు. స్వాతంత్ర్యానంతరం చాలా సంవత్సరాలు కాంగ్రెస్ అధికారంలో



ఉండి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిందని,ఈ రోజు కూడా కాంగ్రెస్ పార్టీ భారతదేశంలోని ప్రధాన రాజకీయ శక్తిగా ఉందని కొనియాడారు.అనంతరం బీజేపీ ఉపాదిహామి పథకం పేరు మార్చడానికి వ్యతిరేకంగా నల్ల రిబ్బన్ లను దరించి గాంధీ విగ్రహం ముందు నిరసన చేపట్టడం జరిగింది.పాత పేరు తిరిగి పెట్టేలా నిర్ణయం తీసుకోకపోతే ఎద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జేజే నర్సయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ మల్లెల లక్ష్మణ్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్రబాబు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యద్ రహిమాన్, యూత్ కాంగ్రెస్ యువజన మండల్ అధ్యక్షుడు బద్ది అవినాష్, బాబాపూర్ సర్పంచ్ సమీర్ పల్లికొండ సర్పంచ్ అశోక్, పిప్రి ఉప సర్పంచ్ జేమ్స్, కల్పన, సాయమ్మ, సమీబాయి, షాదుల్లా, మేకల శ్రీనివాస్, జుబేర్, విక్రం, నదీమ్, అజార్,హకీమ్,నారాయణ, ప్రవీణ్, అజ్మత్, గంగాధర్, కిషన్, మహేష్, కిరణ్, ఖలీం, అంజుమ్, విజయ్, నవీన్, బొర్రన్న, రామ్ రెడ్డి,బైండ్ల మహేష్,అజీమ్, రిజ్వాన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్పు కుట్రను ఖండించిన కాంగ్రెస్

**- గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపిన కాంగ్రెస్ నాయకులు**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

ఏఐసిసి,పిసిసి, పిలుపుతో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.మహాత్మా గాంధీ పేరుతో అమలులో ఉన్న ఉపాధి హామీ పథకం పేరును మార్చి, గాంధీజీ పేరును తొలగించేందుకు బీజేపీ, నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి పట్టణ కమిటీ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని గాంధీ గంజిలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, దేశంలోని పేదలు, కూలీలు,



గ్రామీణ ప్రజలకు జీవనాధారం కల్పించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGS) కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన చారిత్రక సంక్షేమ పథకమని గుర్తుచేశారు. గాంధీజీ పేరు తీసేయడం ద్వారా ఆయన ఆశయాలను, త్యాగాలను తుంగలో తొక్కే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు.బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి నిధులు తగ్గించడం, పనిదినాలు తగ్గించడం, ఇప్పుడు పేరును మార్చే ప్రయత్నాలు చేస్తోందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఇది పేదలపై దాడి చేయడమే కాకుండా, దేశ చరిత్రను మార్చే ప్రమాదకర చర్యగా వారు అభివర్ణించారు. గాంధీజీ ఆశయాలే దేశానికి మార్గదర్శకమని, ఆయన పేరుతో ఉన్న పథకాన్ని మార్చే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి పట్టణ కమిటీ నాయకులు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## సర్పంచ్ ఉప సర్పంచ్ కు సన్మానించిన ఎస్సీ సంఘం సభ్యులు

**సూర్య , నాగిరెడ్డి పేట్**

మండలంలోని నాగిరెడ్డిపేట్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులను ఆదివారం గ్రామ చర్చిలో పాస్టర్ రవి ఎస్సీ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సర్పంచ్ మన్నే వెంకట్, ఉప సర్పంచ్ బాలాజీ, వార్డ్ సభ్యుడు, బలరాం, గ్రామ మైనారిటీ అధ్యక్షుడు షకీల్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సాయ గౌడ్, లను ఎస్సీ సంఘం సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రిజర్వేషన్లు కల్పించడం వల్లే అదే రిజర్వేషన్ల ప్రక్రియ ద్వారా ప్రజా ప్రతినిధులుగా పంచాయతీ



పాలకవర్గం సభ్యులు ఎన్నుకోబడ్డట్టు గుర్తు చేశారు. గ్రామ పాలకవర్గం గ్రామ ప్రజల మధ్య నిత్యం ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ఎల్ల వేళలా కృషి చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్సీ సంఘం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో " రిటైర్డ్ ఆర్మీ " ప్రతిభ

**సూర్య కామారెడ్డి టౌన్**



కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి మాస్టర్అస్ థ్లెటిక్స్ పోటీల్లో కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలానికి చెందిన దండే బోయిన నరేందర్ (రిటైర్డ్ ఆర్మీ) ప్రతిభ చూపారు 45 ఏళ్ల పైబడిన విభాగంలో జరిగిన 10 కిలోమీటర్ల పరుగు పందెంలో ఆయన 49 నిమిషాలు 23 సెకండ్లలో లక్ష్యాన్ని చేరుకొని రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి బ్రోంజ్ మెడలను కైవసం చేసుకున్నారు విజేత దండబోయిన నరేందర్ (ఆర్మీ రిటైర్డ్) కు మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ చేతుల మీదుగా పథకం తో పాటు సర్టిఫికేట్ అందజేశారు, ఈ సందర్భంగా కామారెడ్డి లోని క్రీడాకారులు మరియు అథ్లెటిక్స్ బృందం హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ, ఆవిర్భావ దినోత్సవం

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లాలో జిల్లా పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమయంలో కార్యకర్తలు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కలిసి గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్ర కాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీరాజా గౌడ్ పట్టణ అధ్యక్షులు పండ్లరాజు యువజన అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్ పంపరి లక్ష్మణ్ గోనె శ్రీనివాస్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య, నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ శ్రేణులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య మాట్లాడుతూ..మహాత్మా గాంధీ పేరును బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకం నుంచి తొలగించడంసిగ్గుచేటన్నారు.పేదల కోసం పుట్టిన పార్టీ కాంగ్రెస్ అని, స్వాతంత్ర్య పోరాటంలో క్రియాశీలకంగా వ్యవహరించిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసేలా నాయకులు, కార్యకర్తలు నిరంతరం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సుధాకర్, లక్ష్మణ్ ఠాగూర్, మురళి గౌడ్, ఇమామ్, సురేందర్, గులా హుస్సేన్, శ్రీరామ్ గౌడ్, సంతోష్, వెంకయ్య, కుమార్, ఆరిఫ్, బాబు, నరేష్, గణేష్, నూతన సర్పంచులు, మండల కమిటీ కోఆర్డినేషన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరు కృషి చేయాలి

**- కామారెడ్డి జిల్లా జనసేన నాయకులు జీవన్ నాయక్**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోనీ దేవి విహార్ లో జనసేన పార్టీ జిల్లా కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన జిల్లా నాయకులు జీవన్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి జనసేన కార్యకర్తలను కలుపుకుంటూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. లివిశిష్ట అతిథిగా బాన్సువాడ నియోజకవర్గ పీవోసీ రవీందర్ చౌహాన్ పాల్గొని మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో జరగబోయే జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలను కామారెడ్డి జిల్లా నుంచి భారీ స్థాయిలో జరిపించాలన్నారులి . ఈ కార్యక్ర మంలో జిల్లా నాయకులు సాయి కృష్ణ ఎన్నారై, కృష్ణ స్వామి, సుకదేవ్ మరియు పలు మండలాల జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల,జిల్లా పరిషత్ ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యం

**- బీజేపీ రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి**

**సూర్య,లింగంపేట్**

మండల,జిల్లా పరిషత్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధిక స్థానాలు కైవస చేసుకుంటుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు పైడి ఎలా రెడ్డి అన్నారు.ఆదివారం లింగంపేట మండలంలోని ముస్తాపూర్ గ్రామ సర్పంచ్ రాధా నారాయణ సన్మాన సభ కార్యక్రమానికి అయిన ముఖ్య ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాధా నారాయణను శాలువతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గ్రామ గ్రామాన విస్తరించి వార్డు సభ్యుని మొదలుకొని ఉపసర్పంచ్,సర్పంచ్ స్థానాలు కైవసం చేసుకుని తమ సత్తా చాటింది అన్నారు. త్వరలో జరగనున్న ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో



యువతక ప్రాధాన్యత ఇస్తూ అధిక స్థానాలు కైవసం చేసుకుంటమన్నారు.ప్రజలు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపిస్తారని ఆయన ధీమ వ్యక్తం చేశారు.ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో వెళ్లడంతో ప్రజలు భారతీయ జనతా పార్టీకి బ్రహ్మరథం కడుతున్నారని ఆయన పేర్కొన్నా రు.గ్రామాల అభివృద్ధి లో సర్పంచి పాత్రకి కీలకమని అన్నారు.మూడు నెలల క్రితం భారీ వర్షాలతో కామారెడ్డి జిల్లా నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి కామారెడ్డి జిల్లాలో పర్యటించిన ప్పటికిని నష్టపరిహారం అందించలేదని కేవలం పర్యటనకే పరిమితమైందన్నారు.కోట్ల రూపా యలు నష్టం వాటిల్లిన ఇప్పటివరకు నష్టపరి హారం అందించలేదన్నారు.త్వరలో అసెంబ్లీ సమావేశాల్లో నష్టపరిహారం గురించి ప్రస్తావించి చెల్లించా లన్నారు. లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతా మన్నారు.ఆరు గ్యారంటీలో అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతికుమార్,పట్టణ అధ్యక్షుడు నరేష్,బిజెపి నాయకులు సురేష్, నర్సింలు,సంతోషి, కిషోర్, హరీష్,బాలరాజు, దిలీప్, ప్రసాద్,భాస్కర్ రెడ్డి, నరేందర్,శ్రావణ్,దత్తు, తదితరులున్నారు.

## జనవరి 11న మున్నూరు కాపు సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు మెంబర్ లకు ఘన సన్మానం

**సూర్య ఇందూరు**

నిజామాబాద్ జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో జనవరి 11వ తేదీ ఆదివారం ఉదయం 12 గంటలకు నగరంలోని ప్రగతి నగర్ మున్నూరు కాపు కళ్యాణ మంటపంలో నూతనంగా గెలిచిన మున్నూరు కాపు కులానికి చెందిన సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, వార్డు మెంబర్ లకు ఘణ సన్మానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు, మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ తెలిపారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నిజామాబాద్ జిల్లాలో మున్నూరు కాపు కులానికి చెందిన వారు అత్యధిక సంఖ్యలో గెలుపొంది రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచారని అన్నారు.స్థానిక ప్రగతి నగర్ మున్నూరు కాపు కళ్యాణ మంటపంలో ఆదివారం మధ్యాహ్నం



ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.నిజామాబాద్ జిల్లాలో 67 మంది మున్నూరు కాపు సర్పంచ్ లు,60 మంది ఉప సర్పంచ్ లు,వందలాది మంది వార్డు మెంబర్ లు గెలుపొందారని చెప్పారు.పార్టీలకు అతీతంగా వీరందరికి ఘన సత్కారం చేసి గౌరవించాలని జిల్లా మున్నూరు కాపు సంఘం భావిస్తుందని కావున గెలిచిన మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్ లు పెద్ద సంఖ్యలో హాజరై ఈ సన్మానం కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.మున్నూరు కాపుల ఐక్యతే వారి అభ్యున్నతే ప్రథమ కర్తవ్యంగా భావించి తన తండ్రి స్వర్గీయ ధర్మపురి శ్రీనివాస్ కృషి చేశారని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను నెరవేరుస్తానని చెప్పారు.తాను జిల్లాలో మున్నూరు కాపుల ఐక్యతే లక్ష్యంగా వారి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తూ ముందుకు సాగుతానని చెప్పారు.ఈ విలేకరుల సమావేశంలో మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు, సీనియర్ న్యాయవాది ఆకుల రమేష్,బంటు బాలవర్థి,ప్రధాన కార్యదర్శి దారం సాయిలు, ఆకుల చిన్న రాజేశ్వర్,ఆకుల రాఘవేందర్, బంటు బలరాం,కౌడపు శరత్,గాండ్ల లింగం,సిర్ప నాగన్నరామర్తి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సర్పంచులకు ఘన సన్మానం

**సూర్య,లింగంపేట్**

లింగంపేట మండల నూతన ముదిరాజ్ సర్పంచ్ లకు పట్టణ శబరి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శాలవ కప్పి ఘనంగా సత్కరించారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ముదిరాజ్ కులస్తులు గెలుపొందారు.లింగంపేట్ మండలంలోని ఆయా పార్టీలు బలపరిచిన 7 ఏడుగురు ముదిరాజ్ కులానికి చెందిన సర్పంచులు14 మంది ఉప సర్పంచ్ గెలుపొందారు .వీరికి లింగంపేట పట్టణ శబరి ముదిరాజ్ సంఘం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గెలుపొందినటువంటి ముదిరాజ్ కులానికి చెందిన సర్పంచ్,ఉప సర్పంచ్లకు పెద్దమ్మ ఆలయంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని శెట్టిపల్లి సంగారెడ్డి కత్తుల లక్ష్మి. బానాపూర్ సర్పంచ్ సంగమేశ్వర,జల్దిపల్లి, సర్పంచ్ తెగుళ్ల సంగీత రమేష్,అయ్యపల్లి సర్పంచ్ లింగం,రాంపల్లి సర్పంచ్ సరుప యాదయ్య,ఎక్కపల్లి సర్పంచ్ పరువయ్య దుర్గమ్మ సజ్జనపల్లి సర్పంచ్ సిద్ది రాములు తో పాటు పోతాయిపల్లి ఉపసర్పంచ్ సంద బాలయ్య, ముంబాజి పేట ఉపసర్పంచ్ లింగం,సజనపల్లి ఉపసర్పంచి కిష్టయ్య శెట్టిపల్లి సంగారెడ్డి ఉపసర్పంచ్ రాజు జల్దిపల్లి ఉప



సర్పంచ్ రాజు. తో పాటు పలువురు ఉపసర్పంచ్ లకు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శబరి ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ ముదిరాజులు కలిసికట్టుగా ఉండాలని రానున్న ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా పనిచేసే ముదిరాజ్ లను గెలిపించాలన్నారు.గ్రామాల్లో ఎంపీటీసీ జడటిసి ఎన్నికల్లో అధిక స్థానాలు గెలుసుకోవాలని వారు గెలుపు కోసం మండల కమిటీ గ్రామ కమిటీ కష్టపడి పనిచేసి గెలిపిస్తామని భరోసా ఇచ్చారు. గ్రామాల్లో ముదిరాజుల మధ్య విభేదాలు లేకుండా అందరం సమన్వయంతో పనిచేసి ముదిరాజ్ జెండాలు ఎగురవేయడానికి అందరూ ముందుకు రావాలన్నారు.పార్టీలు ఏవైనా ఏజెండా ఒకటే అన్నారు.మండలంలో ముదిరాజులు అధిక జనాభా ఉందని జాతి కోసం ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో లింగంపేట శబరి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లి సత్యం, మాజీ అధ్యక్షులు దూరిశెట్టి అశోక్, రాజారాం బాలయ్య,ఉపాధ్యక్షులు బొల్లారం క్రాంతి కమార్ జిల్లా ఆర్ఎంపీపీ ఎంపీ అసోసియేషన్ అధ్యక్షుడు నిజ్జన విట్టల్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు సాయికుమార్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల యూత్ అధ్యక్షుడు రాయిని అశోక్, తల్వార్ సాయిలు,శబరి ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి చామంతుల వెంకటి, సురేష్,కృష్ణ,రాములు,అశోక్,లక్ష్మయ్య,శబరి ముదిరాజ్ సంఘం కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దింత్సవం

**సూర్య,లింగంపేట్**




లింగంపేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు.అనంతరం మండలంలో గెలుపొందిన నూతన సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డ్ మెంబెర్లను లను కాంగ్రెస్ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. బోనాల బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బాలగౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆయనకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం తిమ్మాజివాడి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి బాధితుని కుటుంబాన్ని ఉమ్మడి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు పరామర్శించారు.ఇటీవల గోల్కొండ హరిబాబు 30 సంవత్సరాల యువకుడు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల గురై మృతి చెందాడు ఈ విషయం తెలుసుకొని మాజీ జెడ్పిటిసి ఆ గ్రామానికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. బాధితునికి 9 నెలల కూతురు ఉంది ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ దృష్టికి తీసుకెళ్లి మీ కుటుంబానికి అండగా నిలిచే విధంగా ఉంటామని హామీ ఇచ్చారు. మాజీ జెడ్పిటిసి వెంట మండల మైనార్టీ నాయకుడు దస్తగిరి జిల్లా బీసీ నాయకుడు మాజీ సర్పంచ్ లు మధుసూదన్ రావు గంగాధర్ నూతన ఉపసర్పంచ్ రవీందర్రావు గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు వార్డు సభ్యుడు నరసయ్య శ్రీనివాస్ రెడ్డి శోభ నందిపేట్ మల్కవ్వ తో పాటు పలువు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎఫ్ సి ఓ లో చేరండి మెంబర్షిప్ పొందండి

**- సొసైటీ గా ఏర్పడి రైతులు లబ్ధి పొందవచ్చు...!**

**- కార్య దర్శి యం విశ్వనాథం**

**సూర్య ఎల్లారెడ్డి**

పై అధికారుల ఆదేశానుసారం ఎఫ్ పి ఓ ఫార్మర్ ప్రొడ్యూసర్ఆర్గనైజేషన్ గురించి ఆదివారం గడ్డి మాసాని పేట్, కొత్తపల్లి, తిమ్మాపూర్ రైతులతో మాట్లాడి మెంబర్షిప్ తీసుకోవాలని కార్యదర్శి ఎం విశ్వనాథం సూచించారు రైతులకు అన్ని విధాల ఎఫ్ పి ఓ,(ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజన్స్ లో మెంబర్షిప్ తీసుకుంటే రైతులకు అన్ని రకాలుగా లబ్ది పొందవచ్చు అని తెలిపారు, రైతులకు చెరువలో ఉంటుందని ఒక సొసైటీ సంస్థగా నిలబడుతుందని అందులో మనమందరం భాగస్వామ్యం కావాలని కోరారు పట్టా పాస్ బుక్, తోపాటు మెంబర్షిప్ కలిగి ఉండాలని రైతులతో కోరారు ఈ కార్యక్రమంలో రైతులు శ్రావణ్, రాజు, వహాబ్, సొసైటీ సిబ్బంది మల్లేష్ తో పటు తదితరులు పాల్గొన్నారు.



# ఓసి ల సింహగర్జనను విజయవంతం చేయాలి

సూర్య, హుజురాబాద్



జనవరి 11వ తేదీన హన్మకొండ ఆర్ట్స్ కాలేజీలో జరిగే ఓసిల సింహ గర్జన మహాసభను విజయ వంతం చేయాలని ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో సింహ గర్జన సభ విజయవంతానికి సన్నాహక సమావేశం జరిగింది. ఈ సభలో పలువురు రెడ్డి, వెలమ, వైశ్య, బ్రాహ్మణ, కమ్మ, మార్వాడి సంఘాల నాయకులు మాట్లాడుతూ... ఓసీల హక్కుల కోసం ఓసిలంతా ఐక్యంగా ఉండి పోరాటం చేయాలన్నారు. హన్మకొండ లో జరిగే సింహ గర్జన సభకు భారీగా తరలివచ్చి ఓసీల చైతన్యాన్ని ప్రభుత్వానికి తెలుపాలన్నారు. ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై రాజకీయ పబ్బం కోసం కొన్ని దుష్ట శక్తులు చేస్తున్న అసత్య ప్రచారాలు, పన్నుతున్న కుట్రలను సాగనివ్వబోమని అన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో చట్ట బద్ధత గల ప్రత్యేక ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఓసి విద్యార్థులకు టెట్ రాత పరీక్ష అర్హత మార్కులను 90 నుంచి 70 కి తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓసి జేఏసి రాష్ట్ర నాయకులు చందుపట్ల నర్సింహా రెడ్డి, గూడూరి స్వామి రెడ్డి, పోరెడ్డి శంతన్ రెడ్డి, తాటిపల్లి రాజన్న, కంకనాల సరోజన, ఎడవెల్లి కొండాల్ రెడ్డి, గందే శ్రీనివాస్, పోల్సాని రామారావు, ముచ్చ సమ్మిరెడ్డి, రాంరెడ్డి, మూగల రాజిరెడ్డి, క్యాస ఉపేందర్, పోరెడ్డి కిషన్ రెడ్డి, గోలి సరోజన, గూడూరి స్వామి రెడ్డి, ఏనుగు మహిపాల్ రెడ్డి, కొన్నే సమ్మిరెడ్డి, ఉమ్మెంతల శ్యాం సుందర్ రెడ్డి, సారబుడ్ల రాజి రెడ్డి, ఈదులకంటి దేవేందర్ రెడ్డి, దోమకుంట్ల దేవేందర్ రెడ్డి, గూడూరి చైతన్య రెడ్డి, గూడూరి మల్లారెడ్డి, బోయినపల్లి దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజల పక్షాన నిలిచిందే కాంగ్రెస్ పార్టీ

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి - ఇల్లంతకుంట లో ఘనంగా పార్టీ అవిర్భావ వేడుకలు**

సూర్య,ఇల్లంతకుంట



కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వతంత్రం తీసుకొచ్చి పార్టీ, దేశ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసి అభివృద్ధికి బాటలు వేసింది కాంగ్రెస్ పార్టీయేననిముస్కానీ పేట సర్పంచ్, ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను, పార్టీ జెండా ను ఎగరవేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ దేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అలాగే పేద బడుగు బలహీన వర్గాలకు ఎప్పుడు అండగా ఉంటూ ప్రజల పక్షాన నిలబడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, దేశంలో ఇప్పుడు నడుస్తున్న చాలా సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టినవే , దేశానికి దశ దిశ చూపించి ందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అని స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. ఇప్పుడు కేంద్రంలో బిజెపి పార్టీ ప్రజలకు మేలు చేయ కుండా పథకాల పేర్లను మారుస్తూ కాలం వృధా చేస్తుందని ఆరోపించారు. ఉపాధి హామీ సంబం ధించిన పేరును మారుస్తూ గాంధీ అనే పదం లేకుండా చూడాలని బిజెపి వ్యవహరిస్తుందని ఇది సరైన పద్ధతి కాదని సూచించారు. వెంటనే పేరు మార్చకుండా పని దినాలను పెంచుతూ పేదలకు ,బడుగు బలహీన వర్గాలకు ఉపయో గకరంగా ఉండేలాగా వివరించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కోఆర్డినేటర్ రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురా లు పుష్పలత, మానకొండూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకట్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్, సర్పంచులు మామిడి రాజు, కథ మల్లేశం, నవీన్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశం, వెంకట్ రెడ్డి, సత్యలక్ష్మి, వీరేశం , కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ నరేష్, మైనారిటీ సెల్ అధ్యక్షులు జమాల్, సినియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు , యువకులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి మల్లేశం చేసిన సేవలు ఎనలేనివి

సూర్య, హుజురాబాద్



ఉద్యోగాన్ని కేవలం జీతం కోసం కాకుండా అంకితభావంతో విద్యారంగానికి చంద్రగిరి మల్లేశం చేసిన సేవలు ఎనలేనివని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని అంబికా కన్వెన్షన్ హాల్ లో స్కూల్ అసిస్టెంట్ చంద్రగిరి మల్లేశం పదవీ విరమణ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 41 సంవత్సరాలుగా విద్యారంగానికి మల్లేశం అంకిత భావంతో చేసిన సేవలు ఇతర ఉపాధ్యాయులకు ఆచరణీయమని, స్ఫూర్తిదాయకమని అన్నారు. పదవి విరమణ తర్వాత సమాజం కోసం ఆయన పని చేయాలని పలువురు సూచించారు. వృత్తినే దైవంగా భావించిన మల్లేశం ముక్కు సూటిగా వ్యవహరించేవాడని, అదే సమయంలో అందరికి సహాయం చేసే గుణం కలవాడని అన్నారు. ఈ సందర్భంగా చంద్రగిరి మల్లేశం దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ నాయకులు టి. లింగారెడ్డి, ఏ. శ్రీనివాస్ రెడ్డి, పలకల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, నరహరి చక్రధర్, బండ శ్రీనివాస్, ఖైరునిసా బేగం, తిరుమల, సొల్లు సారయ్య, విడపు రాజు, సరోజన, భారతి, పోతుల సంజీవ్, సొల్లు అశోక్, కుటుంబ సభ్యులు చంద్రగిరి, కొమురయ్య, చంద్రగిరి శ్రీనివాస్, చంద్రగిరి ప్రభాకర్, డాక్టర్ ప్రదీప్, ప్రపుల్ల కుమార్, డాక్టర్ ప్రజ్ఞ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ అంటూనే గాడ్సే వారసత్వాన్ని కొనసాగిస్తుంది

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

సూర్య సిరిసిల్ల టౌన్



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు పట్ల జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్,మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయ, డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ పాల్గొన్నారు.సిరిసిల్ల పట్టణంలోని మాత్మ గాంధీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పిస్తూ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చడానికి నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల పేర్లను మార్చడమే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పనిగా పెట్టుకుందని అన్నారు. కేంద్రంలోని అప్పటి యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిరుపేదలకు ఉన్న ఊరిలోనే ఉపాధి కల్పించే ఉద్దేశంతో రూపొందించడం జరిగిందని ఈ పథకం ద్వారా కార్మికుల వలస జీవితాలు మెరుగు పడ్డాయని అన్నారు.యూపీఏ చైర్మన్ సోనియా గాంధీ నిరుపేదల పక్షాన ఆలోచించి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రూపొందిస్తే మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా ఉండి అమలులోకి తీసుకువచ్చారని అన్నారు.మహాత్మా గాంధీ అంటే మాకు ప్రేమ ఉంది అంటూనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గాడ్సే వారసత్వాన్ని కొనసాగిస్తూ,ప్రభుత్వ సంక్షేమ పథకాలకు గాంధీ పేరు తొలగిస్తుందని అరపించారు.

# ఆ"పూర్వ" కలయిక

సూర్య, భీంగల్



భీంగల్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 1999-2000 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఎన్నో సంవత్సరాల విరామం తర్వాత తిరిగి ఒక్కచోట చేరిన స్నేహితులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పాఠశాల జీవితం నాటి అనుభవాలు, ఉపాధ్యాయులతో గడిపిన మధుర క్షణాలు, తరగతి గదుల్లో జరిగిన చిన్నచిన్న సంఘటనలు, ఆటల మైదానంలో గడిచిన రోజులను గుర్తు చేసుకుంటూ ఆనందంగా చర్చించుకున్నారు. అప్పటి బాల్య స్నేహాలు ఇప్పటికీ చెరిగిపోని అనుబంధాలుగా కొనసాగుతున్నాయనడానికి ఈ సమ్మేళనం నిదర్శనంగా నిలిచింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ పార్టీ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చింది. ఆటపాటలు, సరదా కార్యక్రమాలతో సమ్మేళనం ఉత్సవంలా కొనసాగింది. ఉద్యోగాలు, కుటుంబ బాధ్యతలతో నిత్య జీవనంలో బిజీగా ఉన్నప్పటికీ, ఈ రోజున అందరూ ఒకే కుటుంబ సభ్యుల్లా కలిసి కొద్దిసేపు గడపడం విశేషంగా మారింది.స్నేహితుల మధ్య పరస్పర సహకారం, ఐక్యత, మానవసంబంధాల విలువలను గుర్తు చేసేలా ఈ సమ్మేళనం సాగింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి సమావేశాలను తరచుగా నిర్వహిస్తూ స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే మధుర జ్ఞాపకంగా మిగిలిందని పాల్గొన్న విద్యార్థులు తెలిపారు.

## అన్నను చంపిన నిందితుడికి రిమాండ్

సూర్య- బిక్కనూర్

మండలంలోని మోటాట్ పల్లి గ్రామంలో శనివారం ఎర్ర రాజు అనే వ్యక్తిని హత్య చేసిన అతని తమ్ముడు శివ కుమార్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ సంపత్ కుమార్ తెలిపారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో నిందితుడిని ప్రవేశపెట్టారు. తన సోదరుడు అక్రమ సంబంధం పెట్టుకోవడం వల్ల తనకు పెళ్లి సంబంధాలు రావడంలేదని, అలాగే పంటకు సంబంధించిన డబ్బులు దుబారా చేయడం వల్ల కోపంతో అన్నను చంపినట్లు నిందితుడు శివకుమార్ ఒప్పుకున్నట్లు సిఐ తెలిపారు. ఈ మేరకు శివకుమారును అరెస్ట్ చేసి రిమాండ్ కొరకై జైలుకు తరలించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## మొక్కులు చెల్లించిన యువజన కాంగ్రెస్ నాయకుడు

సూర్య ముత్తారం



మొక్కు చెల్లించిన యువజన కాంగ్రెస్ నాయకుడు. కేశనపల్లి గ్రామ సర్పంచ్‌గా పెగుడ తిరుమల కుమార్ యాదవ్ ఘన విజయం సాధించడంతో కేశనపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలవేన మారుతి కేశనపల్లి గ్రామంలోని పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి మొక్కు చెల్లించారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో, ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్‌గా ఎన్నికైన పెగుడ తిరుమల కుమార్ యాదవ్ గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పని చేయాలని, గ్రామ ప్రజలు ఇచ్చిన మద్దతు ప్రజాస్వామ్యానికి నిదర్శనమని, సర్పంచ్ పెగుడ తిరుమల కుమార్ యాదవ్ నాయకత్వంలో కేశనపల్లి గ్రామం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తూ పెద్దమ్మ తల్లికి పూజలు చేసినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజాసంక్షేమం లక్ష్యంగా యువజన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌కు సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, సర్పంచ్ పెగుడ తిరుమల కుమార్ యాదవ్, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్ యాదవ్, ఉపసర్పంచ్ సింగనవేన సదయ్య యాదవ్, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.